సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా


బుధవారం । 1 । మే । 2024



అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన 8లో

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిందని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పేర్కొన్నారు.

సిరులతల్లికి పద్మారాధన



విశాఖ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు.



చెస్ శిక్షణకు విశేష స్పందన

విశాఖ: మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత చెస్ శిక్షణ శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది.

న్యూస్‌రీల్

సార్వత్రిక ఎన్నికలకు వార్ రూమ్



రాజ్యసభ సభ్యుడు, ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

విశాఖ సిటీ: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలో ఎన్నికల సూచనలు, సలహాల కోసం ఆయా పార్లమెంట్ నియోజకవర్గాలకు ప్రత్యేక వార్ రూమ్(సమాచార కేంద్రం) ఏర్పాటు చేసినట్లు రాజ్యసభ సభ్యుడు, ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఎండాడలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను ఓటర్లు, పార్టీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయా నియోజకవర్గ పార్లమెంట్ పరిధిలోని మొబైల్ నంబర్లను వెల్లడించారు.

శ్రీకాకుళం: 9908193959
విజయనగరం: 6309523499
విశాఖపట్నం:6281895835
అల్లూరి సీతారామరాజు : 7386069369
అనకాపల్లి: 8019622677

పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు

- రంపచోడవరం ఆర్వో ప్రశాంత్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

గంగవరం: రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయిలో సిబ్బందికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ఆర్వో, సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి, సెక్టోరియల్ అధికారులు, బీఎల్వోలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్, ఎంపీడీవో, బీఎల్వోలను ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది తగు జాగ్రత్తగా వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రంలో పరిస్థితులు, పోలింగ్ సరళిని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలను బీఎల్వోల నుంచి తెలుసుకున్నారు. నూరుశాతం పోలింగ్ జరిగేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తహసీల్దార్ సత్య సులోచన, ఎంపీడీవో బి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్

రంపచోడవరం: ఏజెన్సీలోని గిరిజన యువకులు ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా తమ ఎంప్లామెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని గిరిజన సంక్షేమశాఖ డీడీ అబ్బలోం తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్‌లో చదువుకున్న యువత సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్‌తో పాటు ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాలు, ఫొటోను అప్లోడ్ చేసుకోవచ్చన్నారు. గతంలో ఎంప్లాయిమెంట్ చేసుకున్న వారు ఇకపై ఆన్‌లైన్‌లో రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు.

రామానంద స్వామికి సత్కారం




రామానంద స్వామిని సత్కరిస్తున్న అఖిల భారతీయ వనవాసీ కల్యాణాశ్రమం ప్రతినిధులు

చింతపల్లి రూరల్: మండలంలోని పాకలపాడు గురుదేవుల ఆశ్రమం వద్ద మంగళవారం రామానంద స్వామిని సత్కరించారు. ఆయన మండలంలోని కృష్ణాపురం నుంచి అయోధ్యకు సుమారు 1600 కిలోమీటర్ల మేర కాలినడకన పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా అఖిల భారత వనవాసీ కల్యాణాశ్రమం ప్రతినిధి సోమయాజులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుదేవుల సంఘ అధ్యక్షుడు మత్స్యరాస మత్స్యరాజు, కార్యదర్శి సేగ్గి సత్యనారాయణ, సాయి పంతులు, మోహన్‌దాస్, ప్రతాప్‌రుద్ర, గెమ్మిల మోహన్‌రావు, చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు, జి.మాడుగుల నుంచి వందల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

అరకు పార్లమెంట్‌లో మహిళా ఓటర్లే కీలకం

- పురుషుల కన్నా 47,104 మంది అధికం
- ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇదే పరిస్థితి
- మొత్తం ఓట్లు 15,54,633
- పురుషులు 7,53,709
- మహిళలు 8,00,813
- ఇతరులు 111



నియోజవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,0,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04,715	4	2,04,489
అరకువేలి	1,19,429	1,26,053	7	2,45,489
పాడేరు	1,19,790	1,28,581	16	2,48,387
రంపచోడవరం	1,31,901	1,45,400	16	2,77,317
మొత్తం	7,53,709	8,00,813	111	15,54,633

సాక్షి, పాడేరు : రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వ్ అయిన అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. మొత్తం ఓటర్లలో వారే అత్యధికంగా ఉన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో మొత్తం 15,54,633 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 7,53,709, ఇతరులు111, మహిళలు 8,00,813 మంది ఉన్నారు. పురుషుల కంటే 47,104 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కూడా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో వారి ఓటుల్లే కీలకం కానున్నాయి. అరకు పార్లమెంట్ పరిధిలో ఈ రెండేళ్లలో కొత్త ఓటరుగా నమోదైన 12,367 మంది యువతులు తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నూరుశాతం ఓటు హక్కును వినియోగించుకునే లక్ష్యంతో ఎన్నికల యంత్రాంగం ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది..గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు, కళాశాలల్లో చదువుతున్న యువతులకు, ఉపాధి కూలీలకు కూడా ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.



తొలిసారిగా ఓటు హక్కు వినియోగం



తొలిసారిగా ఈ ఎన్నికలలో ఓటు వేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. పెదబయలు మండల కేంద్రం సీతగుంట పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నా. అధికారులు దరఖాస్తు పరిశీలన అనంతరం ఓటు హక్కు కల్పించారు.

– లోచలి స్వాతిరాణి, ఏజీబీఎస్సీ విద్యార్థిని, పెదబయలు

పాడేరులో ఓటు హక్కు



ఫారం 8 ద్వారా పాడేరులోనే ఓటు హక్కు పొందా.అరకు పార్లమెంట్‌తో పాటు జిల్లాలో కూడా మహిళా ఓటర్లే అధికంగా ఉండటం సంతోషంగా ఉంది. ఈ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంతో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. మహిళల ఓటింగ్ పెంచేందుకు మరింత దృష్టిపెడతాం.

– ఎం.విజయ సునీత, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

పాయకరావుపేటకు నేడు సీఎం రాక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పలనాగిరెడ్డి, ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

- మధ్యాహ్నం 1.10 గంటలకు సూర్యమహల్ జంక్షన్‌లో బహిరంగ సభ
- సభా ఏర్పాట్లు పరిశీలించిన వైవీ సుబ్బారెడ్డి, తలశిల రఘురాం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు

సాక్షి, అనకాపల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మే నెల 1వ తేదీన బుధవారం పాయకరావుపేటకు వస్తున్నారు. పాయకరావుపేట సూర్యమహల్ జంక్షన్‌లో నిర్వహించే బహిరంగ సభలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. జిల్లాలో చోడవరం బహిరంగ సభ సూపర్ సక్సెస్ అవ్వడంతో అదే రీతిలో పాయకరావుపేటలో కూడా మరింత విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

సభా ఏర్పాట్లు పరిశీలించిన వైవీ సుబ్బారెడ్డి

వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, ఎంఎస్ఎంఈ చైర్మన్ డీవీ సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ఉన్నారు.

సీఎం పర్యటన ఇలా..

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం 9 గంటలకు తాడేపల్లిలో గల తన నివాసం నుంచి రోడ్డు మార్గం గుండా 9.20 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 9.30 గంటలకు విమానంలో బయలుదేరి 10.15 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి విజయనగరం జిల్లా బొబ్బిలికి చేరుకుని.. అక్కడ బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 12.50 గంటలకు పాయకరావుపేటలో మంగవరం రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గాన బయలుదేరి 1.10 గంటలకు పాయకరావుపేట సూర్యమహల్ జంక్షన్ వద్ద నిర్వహించే బహిరంగ సభ వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ బహిరంగ సభ జరుగుతుంది. అనంతరం 2.15 గంటలకు బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, 2.25 గంటలకు హెలికాప్టర్‌లో ఏలూరు వెళతారు.

కట్టుదిట్టమైన భద్రత..

సీఎం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ, అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ మంగళవారం పరిశీలించారు. సీఎం భద్రతా సిబ్బంది, స్థానిక పోలీస్ యంత్రాంగంతో కలిసి హెలిప్యాడ్ స్థలాన్ని, బహిరంగ సభ జరిగే సూర్యామహల్ సెంటరును పరిశీలించారు. బారికేడ్లు ఏర్పాటు తదితర విషయాలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో కూడా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా భారీ భవంతులను ఇప్పటి నుంచే పోలీసులు తమ అధీనంలోకి తెచ్చుకునే చర్యలు ప్రారంభించారు. ట్రాఫిక్ నియమాలపై కూడా పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు.

జగనన్న వెంటే గిరిజనం



టీడీపీ కుటుంబాలను ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

- ఆయన నాయకత్వానికి సంపూర్ణ మద్దతు
- రోజురోజుకు పెరుగుతున్న చేరికలు
- గొందిపాకలులో 50 టీడీపీ కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ తీర్థం
- కండువాలు కప్పి ఆహ్వానించిన పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

సాక్షి,పాడేరు: గిరిజన గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి సంపూర్ణ మద్దతునిస్తున్నారు.టీడీపీకి అనుకూలంగా ఉన్న కొద్దిపాటి గిరిజన కుటుంబాలు కూడా వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నాయి. చింతపల్లి మండలంలో టీడీపీకి కంచుకోటగా గుర్తింపు పొందిన గొందిపాకలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. టీడీపీ నేతలు జనకన సింహాచలం, తరుణ్ మూర్తి, బౌడ సాయిచరణ్, శ్రావణ్‌కుమార్, లోచలి నాయుడు, గెమ్మెలి చిన్నంనాయుడు, వనుము సుధీర్‌కుమార్, పాంగి రాజబాబు, వంజరి గణేష్, వంతాల లవరాజు తదితరుల కుటుంబాలు చేరాయి. గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్న జగన్ మోహన్‌రెడ్డికి పూర్తి మద్దతు తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనూజారాణిని గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీటీసీలు మోహన్‌రావు, లోవరాజు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాల్లోనే పింఛను సొమ్ము జమ

- ఖాతాలు లేని వారికి ఇళ్ల వద్ద పంపిణీ
- కలెక్టర్ విజయ సునీత

సాక్షి, పాడేరు: ఎన్నికల నియమావళికి లోబడి ప్రభుత్వం జారీ చేసిన మార్గనిర్దేశకాలు ప్రకారం మే, జూన్ నెలల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని కలెక్టర్ ఎం .విజయసునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయాలకు పింఛన్‌దారులు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో 1,27,435మంది సామాజిక భద్రత పథకం ద్వారా పింఛన్లు పొందుతున్నారన్నారు. వీరిలో 1,08,626 మంది పింఛన్ సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వీల్ చైర్, మంచానికి పరిమితమైన వారు ,డీబీటీ పేమెంట్ రిజక్ట్ అయిన వారు మొత్తం 18, 809 మంది ఉన్నారన్నారు. వీరికి మాత్రం ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేసేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

పేదలకోసం తరలిస్తున్న ఉడ్ బర్నింగ్ స్టౌల స్వాధీనం

- టీడీపీ నేతల ఫిర్యాదుతో ఇబ్బందులు
- ఎన్నికల అనంతరం పంపిణీ చేయాలని స్వచ్ఛంద సంస్థకు అధికారుల ఆదేశం



స్టౌలు తీసుకు వచ్చిన కంటైనర్

ఎటపాక: పేదల కోసం ఓ స్వచ్ఛంద సంస్థ తీసుకువెళ్తున్న ఉడ్ బర్నింగ్ స్టౌలను మండల అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. క్రాప్ జోన్ అగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ సంస్థ ఏటా ఉడ్ బర్నింగ్ స్టౌలను పేదలకు పంపిణీ చేస్తోంది. దీనిలో భాగంగా 1600 స్టౌలను కంటైనర్‌తో మండలంలోని కాపవరం తరలిస్తున్నారు. దీనిపై టీడీపీ నేతలు చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఎటపాక రెవెన్యూ, మండల పరిషత్, ఎన్నికల అధికారులు కంటైనర్, పత్రాలను పరిశీలించారు. అన్నీ సవ్యంగా ఉండటంతో ఎన్నికలు ముగిసేంతవరకు స్టౌల పంపిణీ నిలిపివేయాలని ఆ సంస్థ ప్రతినిధులకు వారు సూచించారు. వాటిని మండల కేంద్రమైన ఎటపాక తరలించి అధికారుల ఆధీనంలో భద్రపరిచారు. టీడీపీ నేతల ఫిర్యాదుతో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు.

వాగులో దిగి.. ప్రాణాల మీదకు..





ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో వైద్య సేవలు పొందుతున్న చిన్నారులు మనీషా, నందిని

- స్నానం చేసేందుకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు
- నీట మునిగి అపస్మారక స్థితికి..
- వెంటనే బయటకు తీసిన స్థానికులు
- పరిస్థితి విషమం
- ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో అత్యవసర చికిత్స అందిస్తున్న వైద్యులు

ముంచంగిపుట్టు: స్నానం చేసేందుకు సరదాగా వాగులో దిగిన చిన్నారులు ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. వాగులో మునిగిపోతున్న వారిని స్థానికులు కాపాడారు. అయితే అప్పటికే నీరు పూర్తిగా తాగడంతో ఇద్దరు చిన్నారులు స్పృహ కోల్పోయారు. దీంతో తల్లిదండ్రులు హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో స్థానిక సీహెచ్‌సీకి తీసుకురావడంతో అత్యవసర వైద్యం అందిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. పెదబయలు మండలం జామిగూడ పంచాయతీ గుంజివాడ గ్రామానికి చెందిన డి.నందిని (8), డి.మనీషా (8) మంగళవారం సాయంత్రం స్నానం చేసేందుకు గ్రామ సమీపంలో ఉన్న వాగు ఒడ్డున దిగారు. ప్రమాదవశాత్తూ వారు మునిగిపోయారు. ఆ సమయంలో అక్కడ ఉన్న కొంతమంది చిన్నారులు వారిని వాగులోంచి బయటకు తీశారు. అప్పటికే ఇద్దరు చిన్నారులు నీరు తాగేయడంతో స్పృహ కోల్పోయారు. దీంతో వారిని తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనంలో స్థానిక సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వైద్యాధికారి సంతోష్ వైద్య సేవలు అందిస్తున్నారు. నందిని, మనీషా పరిస్థితి విషమంగానే ఉంది. వైద్య సేవలు అనంతరం పరిస్థితి మెరుగు పడకపోతే పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలిస్తామని వైద్యాధికారి తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు సీహెచ్‌సీకి వెళ్లి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

కులమతాలకు అతీతంగా అండగా ఉంటా

- పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు
- ఆయన సమక్షంలో చింతపల్లి యువకులు పార్టీలో చేరిక



పార్టీలో చేరిన యువకులతో పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరులు

చింతపల్లి రూరల్: కులమతాలకు అతీతంగా అండగా ఉంటామని పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండల కేంద్రం చింతపల్లిలో మంగళవారం పాడేరు ఎన్నికల పరిశీలకురాలు పీలా వెంకటలక్ష్మి సమక్షంలో ఆయన గిరిజ నేతరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ కొంతమంది తప్పడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ఎటువంటి పరిస్థితుల్లో నమ్మవద్దన్నారు. అన్ని మతాల వారు ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటే గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పాడేరు అసెంబ్లీ అభ్యర్థిగా తనతోపాటు అరకు పార్లమెంట్ అభ్యర్థి తనుజారాణిని గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరిన సుమారు 30 మంది స్థానిక యువతకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మేము సైతం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కుసిరెడ్డి శివప్రసాద్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ సర్పంచ్ నూరు, కోఆప్షన్ నాజర్‌వలీ, ఎంపీటీసీలు ధారలక్ష్మి, జయలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, జిల్లా పార్టీ యువజన విభాగ కమిటీ కార్యదర్శి మత్స్యరాజు, మాజీ వైస్ ఎంపీపీ మూసరి కృష్ణ పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.10 కోట్లు

సింహాచలం (విశాఖ): శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి హుండీ ఆదాయం గత 35 రోజులకు గాను రెండు కోట్ల 10 లక్షల 60వేల 286 రూపాయలు వచ్చినట్టు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సింహగిరిపై యాత్రిక సదన్‌లో మంగళవారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నగదుతో పాటు 104.100 గ్రాముల బంగారం, 15.450 కిలోల వెండి లభించినట్టు పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన లెక్కింపులో దేవస్థానం ఉద్యోగులు, సిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు

- అభ్యర్థులు నైతిక విలువలు పాటించాలి
- ప్రచార ఖర్చు కచ్చితంగా నమోదు
- ఎన్నికల సాధారణ జిల్లా పరిశీలకుడు వివేకానందన్



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు వివేకానందన్, పంకజ్‌సింగ్, ఆర్వోలు భావన, అభిషేక్



హాజరైన పలు పార్టీల నేతలు, పోలింగ్ ఏజెంట్లు

సాక్షి,పాడేరు: ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,నేతలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.వివేకానందన్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాడేరు, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన రాజకీయ పార్టీల నేతలు, పోలింగ్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థులంతా నైతిక విలువలు పాటించి, నిజాయితీగా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు.

ఎన్నికల ఖర్చు కచ్చితంగా నమోదు: వ్యయ పరిశీలకుడు పంకజ్‌సింగ్

అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చును కచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు పంకజ్‌సింగ్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదన్నారు. ఇందుకు సంబంధించి కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుంచి చెక్కుల రూపంలో చెల్లించాలన్నారు. నగదు రూపేణా రూ.20 వేలకు మించకూడదన్నారు.అభ్యర్థుల రిజిస్టర్లను మే 6,11తేదీలలో పరిశీలిస్తామని, పోలింగ్ పూర్తయిన 24వ రోజున పుస్తకాలన్నింటిని ఆడిట్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

695 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్: పాడేరు, అరకు ఆర్వోలు భావన, అభిషేక్

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు సహకరించాలని పాడేరు,రకులోయ రిటర్నింగ్ అధికారులు భావన వశిష్ట, వి.అభిషేక్ సూచించారు. ఈవీఎంల్లో ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రీవెన్స్ సెల్, ఎన్నికల కోడ్ అమలుకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. 695 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, పోలింగ్ నాడు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందన్నారు. అక్షరమాల ప్రకారం బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల పేర్లు నమోదు చేస్తామన్నారు. ఫారం 7ఏలను ఎన్నికల కమిషన్‌కు పంపించామని, అరకులోయలో 134 మంది, పాడేరులో 86 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, వారంతా ఓటు హక్కు వినియోగానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందిని ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు తగిన భద్రత చర్యలు కూడా తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

చింతూరు: అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ పాలన సాగిందని వైఎస్సార్‌సీపీ అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజా రాణి, రంపచోడవరం ఎమ్మెల్యే, అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చింతూరులో నిర్వహించిన భారీ రోడ్‌షోలో వారు మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. గతంలో పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. జగనన్న ప్రభుత్వంలో గ్రామ సచివాలయాలు, వార్డు వలంటీరు వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు పథకాలు చేరుతున్నాయని వారు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం మేర పూర్తి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని తట్టుకోలేక టీడీపీతో పాటు ఇతర ప్రతిపక్షాలు పింఛన్లపై రాజకీయం చేస్తున్నాయని, మరోసారి జగనన్న ప్రభుత్వం రాగానే ప్రతి ఇంటికీ పింఛన్లు అందిస్తామని వారు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చింతూరు మండలంలో రూ.175 కోట్ల మేర లబ్ధి జరిగిందని, మండలంలో 3,700 మందికి 10 వేల ఎకరాలకు కొండపోడు పట్టాలు ఇచ్చినట్టు తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న కష్టాన్ని చూసి చలించిన జగనన్న యుద్ధప్రాతిపదికన చింతూరులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయించారని, దానిద్వారా ఎంతోమందికి పట్టణాలకు వెళ్లాల్సిన అవస్థలు తప్పాయన్నారు. కల్లబొల్లి హామీలతో ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని, ప్రతి ఇంటికీ మేలు చేకూర్చిన జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కోఆప్షన్ మెంబర్ అక్బర్‌అలీ, నాయకులు కోట్ల కృష్ణ, విజయ్‌రెడ్డి, రాజు, ప్రవీణ్, విప్లవ్‌కుమార్, జిక్రియా, రాంప్రసాద్, మురళి, పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



చింతూరులో రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు



వడ్డిగూడెంలోని రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు, పక్కన అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి

పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

వీఆర్ పురం: పేద ప్రజల పక్షపాతి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని, రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వారందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నదే ఆయన ఆకాంక్ష అని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, వైఎస్సార్‌సీపీ అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజరాణి అన్నారు. మండలంలోని వడ్డిగూడెం, రాజుపేట పంచాయతీల్లో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ నేడు వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామ వలంటీరే దరఖాస్తు పూర్తి చేసి పింఛన్ సొమ్మును ఇంటికొచ్చి అందజేస్తున్నారన్నారు. వీఆర్ పురం మండలంలో జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు రూ.130 కోట్ల మేరకు పైగా నగదు జమ అయిందన్నారు. మండల వ్యాప్తంగా 3,695 మందికి పింఛన్లు అందించినట్టు చెప్పారు. వడ్డిగూడెం సచివాలయ పరిధిలో ఈ ఐదేళ్ల కాలంలో 2, 800 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్ల మేర వివిధ సంక్షేమ పథకాల ద్వారా నగదు జమ అయిందన్నారు. అదే విధంగా రాజుపేట సచివాలయ పరిధిలో 2300 మంది లబ్ధిదారులకు రూ.15.35కోట్లు సంక్షేమానికి అందజేసినట్టు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిలను అత్యధిక మెజారీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ పొడియం గోపాల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు ముత్యాల మురళి, ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, వైఎస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, ఎంపీటీసీలు బంధం విజయలక్ష్మి, సర్పంచులు పిట్టా రామారావు, మూట్ల బాలరాజు, సోడె నరసమ్మ, వడ్డానపు శారద, నాయకులు కాంతారావు, వెంగళరావు, నరేష్, బాలాజీ, ఉమామహేశ్వరరావు, రాజు, గౌతమ్, బాలరాజు, జయరాజ్, జయరాజ్, లక్ష్మణరావు, కన్నారావు, రాజేష్, సాయి, రాము, చినరాజారావు, శ్రీను, ముత్యాలరావు, ముత్యాలరావు, రాజబాబు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం

రంపచోడవరం ఏడీఎంహెచ్‌వో ప్రకాశం

రాజవొమ్మంగి: రోగులకు అన్ని విధాలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని రంపచోడవరం ఏడీఎంఅండ్‌హెచ్‌వో జి.ప్రకాశం చెప్పారు. ఆయన మంగళవారం రాజవొమ్మంగి పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటైన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని పరిశీలించారు. ఈ బ్లాక్‌లోని ఒక రూంలో అన్ని టెస్టులు చేసే ల్యాబ్ ఏర్పాటు చేసుకోవాలని, మరో రూంను మేల్ పేషెంట్ల వార్డుగాను, మరో గదిని స్కానింగ్ కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని బర్త్ వెయిటింగ్ రూం తదితర విభాగాలను ఆయన పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు.



పీహెచ్‌సీలోని వార్డును పరిశీలిస్తున్న ఏడీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశం

మెడికల్ ఆఫీసర్లపై విచారణ

రాజవొమ్మంగి పీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్ నాగార్జున, డాక్టర్ సుష్మా వ్యవహారంపై ఐటీడీఏ పీఓ విచారణకు ఆదేశించారని ఏడీఎంహెచ్‌ఓ అన్నారు. వీరి మధ్య సమన్వయం లోపించి ఒకరు కలెక్టర్‌కు, మరొకరు ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. నివేదికను కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు అందచేస్తామన్నారు. నాలుగు రోజుల క్రితం ఈ ఆస్పత్రిలో ఓ పేషెంట్‌కు మోతాదుకు మించి బీపీ టాబ్లెట్ ఇవ్వడంతో ఆ రోగి అస్వస్థతకు గురైన సంఘటనపై కూడా విచారణ జరిపామన్నారు. పేషెంట్ కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధ్యులు ఎవరనే అంశంపై ఆరా తీస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలో డిశ్చార్జి చేస్తామన్నారు. ఏడీఎంహెచ్‌ఓ పీహెచ్‌సీలో ఉన్న సమయంలోనే ఓ కుటుంబానికి చెందిన వారు ఆస్పత్రిలో వైద్యులు సొమ్ములు తీసుకొని వైద్యం చేస్తున్నట్టు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారు.

34 మందికి కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు

గూడెంకొత్తవీధి: స్థానిక పీహెచ్‌సీలో కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సల శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. పాడేరు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ శిబిరంలో 34 మందికి కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు చేసినట్టు చెప్పారు. లోతుగెడ్డ, ధారకొండ, కోరుకొండ వైద్యాధికారులు లక్ష్మీకాంత్, హిమబిందు, శివప్రసాద్ ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్ కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, చింతపల్లి అదనపు ఏఎస్పీ ప్రతాప్‌శివకిశోర్, డీఎంహెచ్‌వో జమాల్ బాషా ఆదేశాల మేరకు కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు. అధిక సంతానం వల్ల మహిళలు, చిన్నారులు రక్తహీనతకు గురికావాల్సి వస్తుందని, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. గిరిజనులు కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు చేసుకోవాలన్నారు. ఆపరేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికి రూ.1100 ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్టు చెప్పారు. ఆర్‌వీనగర్, జీకేవీధి వైద్యాధికారులు సౌమ్య, వినయ్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.



శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న వారితో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ కృష్ణారావు

విద్యుత్ షాక్‌తో మేక మృతి

రాజవొమ్మంగి: స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో ఆ మార్గంలో మేతకు వచ్చిన మేక అక్కడి కక్కడే మరణించింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకొన్న పొదలు, ఆకులను తినేందుకు వెళ్లిన మేక విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే చనిపోయినట్టు స్థానికులు చెప్పారు. కాగా మేక యజమాని ఎవరో ఇంకా తెలియలేదు.



మృతి చెందిన మేక

హ్యాపీ.. హ్యాపీ



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ అగ్రతాంబూలం

- ప్రభుత్వంలో సామాజిక న్యాయం
- దళిత, వెనుకబడిన వర్గాలకు జగన్ పట్టం
- మంత్రుల నుంచి ఆలయ కమిటీల వరకు అన్నింటా ప్రతినిధ్యం
- అణగారిన వర్గాలకు 70 శాతానికి పైగా పదవులు కల్పించిన సీఎం జగన్

చంద్రబాబు కుటిల ప్రయత్నాలు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కల్లబొల్లి మాటలు చెప్పి తమవైపునకు తిప్పుకోడానికి తెలుగుదేశం పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటి వరకు చంద్రబాబు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి చేశారు. ఎప్పుడూ ఈ అణగారిన వర్గాలను పట్టించుకోని చంద్రబాబు ఈ సారి ఎన్నికల్లో సైతం వీరిని ఓటు బ్యాంకులుగా మార్చుకునే పన్నాగంలో నిమగ్నమయ్యారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో గుర్తుకురాని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై బూటకపు వరాలు కురిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు మతతత్వ పార్టీలతో జతకట్టి.. మైనార్టీలు తమవైపే ఉన్నారంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే 2019 ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన విధంగా బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన జగన్.. వచ్చే ఎన్నికల్లో సైతం వారికి మరింత మేలు జరిగేలా దృష్టి పెట్టారు. వచ్చే ఎన్నికల్లో సైతం మెజార్టీ స్థానాలను వారికే కేటాయించారు. మరోసారి వారికి రాజ్యాధికారంలో భాగస్వాములను చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

విశాఖ సిటీ: ఎస్సీలలో పుట్టాలని ఎవరైనా అనుకుంటారా? అని చంద్రబాబు వారిపై అక్కసు వెళ్లగక్కితే.. సీఎం జగన్ వారికి రాజకీయ పదవులు ఇచ్చి అక్కున చేర్చుకున్నారు. బర్రెలు, గొర్రెలు కాసుకొనే వారికి రాజకీయాలు ఎందుకని చంద్రబాబు వెనుకబడిన వర్గాలను అవమానిస్తే.. జగన్ వారికి ప్రభుత్వంలో ప్రతినిధ్యం కల్పించారు. జాత్యాహంకారంతో బడుగు, బలహీన వర్గాల వారిని చంద్రబాబు చిన్నచూపు చూడగా.. జగన్ వారికి సంపూర్ణ రాజ్యాధికారం కల్పించి పట్టం కట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాలక పార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూడగా.. మొట్టమొదటి సారిగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది. మంత్రి పదవుల నుంచి ఆలయ కమిటీల వరకు అన్నింట్లోను 70 శాతం పదవులు కట్టబెట్టింది. రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాలో సైతం అణగారిన వర్గాల వారికి రాజకీయంగా ఉన్నత పదవులు అందించి సమున్నత స్థానంలో కూర్చోబెట్టింది.

రాజకీయంగా.. ఆర్థికంగా.. : నా ఎస్సీ.. నా ఎస్టీ.. నా బీసీ.. నా మైనార్టీ.. ఇదీ ప్రతి ప్రసంగంలోను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న నినాదం.. కేవలం మాటలకే పరిమితమవలేదు. వారందరికీ రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారు. చంద్రబాబు అక్కసు వెళ్లగక్కిన బడుగు, బలహీన వర్గాలను జగన్ గుండెల్లో పెట్టుకున్నారు. ఒకవైపు పేద, సామాన్యులకు సంక్షేమ పథకాలతో ఆర్థిక చేయూత అందిస్తూనే.. మరోవైపు వారిలో కొందరికి రాజకీయంగా పదవులు అందించి సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నారు.

జిల్లాలో 70 శాతానికి పైగా పదవులు

రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాలో సైతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రతి నియోజకవర్గంలోను 70 శాతానికి పైగా పదవులు ఈ వర్గాలకు కేటాయించింది. సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ఈ విషయాన్ని సుస్పష్టమైంది. 2019 ఎన్నికల్లో సైతం 10 అసెంబ్లీ స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారు. ఇందులో బీసీ వర్గానికి చెందిన బూడి ముత్యాలనాయుడును డిప్యూటీ సీఎంగా కూడా చేశారు. ప్రభుత్వంలోనే కాకుండా నామినేటెడ్ పదవుల్లో సైతం అణగారిన వర్గాలకే సీఎం జగన్ ప్రాధాన్యత కల్పించారు. ఆలయ, మార్కెటింగ్ కమిటీల్లో సైతం అత్యధిక పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంబా రవిబాబు, రెల్లి కమిషన్ చైర్మన్‌గా వడ్డాది మధుసూధనరావు, బీసీ వర్గానికి చెందిన మత్స్యకారుడు కోలా గురువులుకు మత్స్య కార్పొరేషన్ చైర్మన్‌గా, అనంతరం డీసీసీబీ చైర్‌పర్సన్‌తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. అలాగే క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్‌గా జాన్ వెస్లీ, డీసీఎంఎస్ చైర్‌పర్సన్‌గా పల్లా చినతల్లి, డీసీసీబీ చైర్‌పర్సన్‌గా చింతకాయల అనితకు అవకాశం కల్పించారు. అదే విధంగా గవర, యాత, నగరాలు, పటాన్నాయక్ ఇలా అనేక కార్పొరేషన్లకు చైర్మన్లుగా విశాఖకు చెందిన వారికే అవకాశం కల్పించారు. ఇటీవలే వీఎంఆర్‌డీఏ చైర్మన్‌గా బీసీ వర్గానికి చెందిన సనపల చంద్రమౌళిని నియమించారు. అలాగే ఒక్కో నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్లకు సుమారు 70 మంది వరకు డైరెక్టర్లు ఉన్నారు. ఒకవైపు ప్రభుత్వ, నామినేటెడ్ పదవులతో పాటు, పార్టీ బాధ్యతల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలకు సమున్నత స్థానం కల్పించారు.

వాగులో మునిగి వ్యక్తి మృతి

చింతూరు: మారేడుమిల్లి, చింతూరు ఘాట్‌రోడ్‌లోని చింతూరు మండలం తులసిపాక సమీపంలోని వ్యూ పాయింట్ వద్ద ప్రమాదవశాత్తు వాగులో మునిగి ఎటపాక మండలం నందిగామకు చెందిన బొల్లు కొండయ్య(40) అనే వ్యక్తి మృతి చెందాడు. నలుగురు వ్యక్తులు వ్యానులో నందిగామ నుంచి రాజమండ్రికి పొగాకు బుట్టల లోడు తీసుకెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వ్యూ పాయింట్ వద్ద ఆగారు. ఈ క్రమంలో వ్యాను డ్రైవర్ కొండయ్య వాగులో ఒళ్లు శుభ్రం చేసుకునేందుకు నీటిలోకి దిగి ప్రమాదవశాత్తు జారి లోతులోకి పడిపోయి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న మోతుగూడెం ఎస్‌ఐ గోపాలరావు సంఘటనా స్థలానికి చేరుకుని కొండయ్య మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



వాగులో కొండయ్య మృతదేహం

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

జి.మాడుగుల: అగ్ని ప్రమాదంలో గాయపడిన చిన్నారి విశాఖ కెజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో వంజరి పంచాయతీ బలిజపేట గ్రామానికి చెందిన వంతాల దర్శిని(8) ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో వారం రోజుల క్రితం తీవ్రంగా గాయపడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గాయపడిన చిన్నారి దర్శినికి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కెజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వారు తెలిపారు. దీంతో దర్శిని కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



చిన్నారి దర్శిని మృతదేహం

శ్వాసకోశ వ్యాధితో శిశువు మృతి

జి.మాడుగుల: జన్మించిన మూడు రోజులకే పసికందు విశాఖ కెజీహెచ్‌లో మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. మండలంలో బీరం పంచాయతీ వి.కోడాపల్లి గ్రామానికి చెందిన సోమెలి మత్స్యకొండమ్మ ఈ నెల 27న(శనివారం) పాడేరు జిల్లా ఆస్పత్రిలో ఆడ శిశువు జన్మించింది. శిశువు శ్వాసకోశతో ఇబ్బంది పడుతుండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం సోమవారం విశాఖపట్నం కెజీహెచ్‌కు తరలించారు. ఆడ శిశువు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్టు మృతిని తండ్రి కొండబాబు తెలిపారు.



శిశువు మృతదేహం

గంజాయి రవాణా చేస్తున్న మైనర్ అరెస్ట్

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): గంజాయి అక్రమంగా తరలిస్తున్న మైనర్‌ను రైల్వే పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్‌ఐ బాలాజీరావు సిబ్బందితో కలిసి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన మైనర్ వద్ద 16 కేజీల గంజాయి గుర్తించారు. అతడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని జువైనల్ హోంకు తరలించినట్టు జీఆర్పీ ఎస్‌ఐ బాలాజీరావు తెలిపారు. ఒడిశా నుంచి విశాఖ మీదుగా సికింద్రాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్నట్లు తెలిపినట్లు జీఆర్పీ సిబ్బంది చెప్పారు.



జీఆర్పీ సిబ్బంది స్వాధీనం చేసుకున్న గంజాయి

మత్తు ఇంజక్షన్ల అక్రమ విక్రయాలపై దర్యాప్తు

ఎంవీపీ కాలనీ: నగరంలో మత్తు ఇంజక్షన్ల అక్రమ విక్రయాల వ్యవహారంపై నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం రాత్రి ఎంవీపీ కాలనీ పీఎస్ పరిధిలో 490 మత్తు ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుని, వాటిని విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇంజక్షన్ల విక్రయాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఇంజక్షన్లలో డ్రగ్ శాతం ఎంత, అవి అనుమతులకు లోబడి తయారయ్యాయా? లేదా? అనే విషయంపైనా డ్రగ్ ఎక్స్‌పర్ట్స్ పరిశీలిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని, దర్యాప్తు కొనసాగుతుందని ఎంవీపీ పోలీసులు తెలిపారు.